
Search

- ◦

సారంగ సాహిత్య వారపత్రిక

[కొత్త పుస్తకం](#)December 17, 2015

# మనింటికి వుడ్‌హౌస్ వచ్చిన వేళా…




-దాసరి అమరేంద్ర

~


వుడ్‌హౌస్ ఎవరూ?

రావుబహదూర్ సోమేశ్వరరావు ఎవరూ?

మధ్యలో గబ్బిట కృష్ణమోహన్ ఎవరూ?

ఏవిటీ వీరి సంబంధం?

***

తొంబైమూడేళ్ళు జీవించి, అందులో డైబ్బైరెండేళ్ళపాటు రచనా వ్యాసంగం సాగించి 1975లో వెళ్ళిపోయిన మహానుభావుడు పి.జి. వుడ్‌హౌస్.

ఇంగ్లాండు మనిషి. అమెరికా అంటే అభిమానం. "పన్ను" బాధల పుణ్యమా అని ఫ్రాన్సులో ఓ పదేళ్ళు వున్నాడు. రెండో ప్రపంచ యుద్ధంలో జర్మన్లకు చిక్కడిపోయి ఓ ఏడాదిపాటు వారి ఆతిథ్యం స్వీకరించాడు. పొరపాటునో, గ్రహపాటునో ఆ జర్మనీవారి రేడియోలో తన బాణీ ప్రసంగాలు ఓ అరడజను చేసి తన స్వదేశీయుల అసహనానికీ, ఆగ్రహానికీ గురి అయ్యాడు. దాని పుణ్యమా అని మళ్ళీ ఇంగ్లాడులో అడుగు పెట్టకుండా ఓ ముప్పై ఏళ్ళపాటు అమెరికాలో నివసించి, పౌరసత్వం పొంది అక్కడే తనువు చాలించాడు. ఆగ్రహాలు సద్దుమణిగాక మరణానికి కొద్దినెలలు వందు ఆంగ్లప్రభుత్వంవారి నైట్‌హుడ్ పొంది సర్ వుడ్‌హౌస్ అయ్యాడు.

***

వుడ్‌హౌస్ ఏమి రాశాడూ?

చాలా రాశాడు. పుంఖానుపుంఖాలుగా రాశాడు. జబ్బసత్తువ వున్న రోజుల్లో మూడు నెలలకో నవల రాశాడు. ఆ సత్తువ తగ్గినపుడు ఆరునెలలకో నవల.

నవలలు, కథాసంకలనాలు కలిసి తొంబై రెండు పుస్తకాలు. నలభై మ్యూజికల్ కామెడీల లిరిక్సుకి సహరచయిత. ఇవికాక ఉత్తరాలు, జ్ఞాపకాలు, వ్యాసాలు .. ఎన్నో రాశాడు. కానీ ఏది రాసినా – ఎంత వేగంగా రాసినా – కృషి చేసి రాశాడు. నాణ్యతను వదలలేదు. విజయవంతంగా రాశాడు. "మనకాలపు ఉత్తమ రచయిత' అన్నాడో సమకాలీన రచయిత – 1930లో.

నిజానికి ఆయన ఏమి రాశాడూ?

సీరియస్ సాహిత్యం రాయలేదు. సామాజిక అంశాలతో రాయలేదు. వ్యంగ్య విమర్శకూ పూనుకోలేదు. పోనీ హాస్యరచనలు అందామా – అదీకాదు. "ఫార్సు' రాశాడు అని తేల్చారు విశ్లేషకులు. నా వరకూ నాకు ఆయన రాసినది రేలంగి, పద్మనాభంల బాణీల మేలు కలయిక అనిపిస్తుంది.

***

వుడ్‌హౌస్ రచనలు పాఠకులను ఆకట్టుకొన్నాయన్నది నిజం, వాస్తవం. రాసి వందేళ్ళు దాటినా, రాసినాయన వెళ్ళిపోయి నలభై ఏళ్ళు దాటినా అతనిని చదివేవాళ్ళు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ ఉన్నారు. ఇంగ్లీషులోనే గాకుండా తమతమ సొంత భాషలలో అనువదించుకుని చదివేవాళ్ళూ వేలకొద్దీ ఉన్నారు. మన తెలుగులో బాపూరమణల దగ్గిర్నించి గబ్బిట కృష్ణమోహన్ వరకూ ఆయన అభిమానులు అసంఖ్యాకం.

ఊరికే అభిమానించి ఊరుకోకుండా వుడ్‌హౌస్‌ను అనుసృజించి పెడుతున్నారు గబ్బిట.

***



సరదాగా మరికొంతసేపు అన్న వుడ్‌హౌస్ అనుసృజనలో మొత్తం పదకొండు కథలు ఉన్నాయి. అందులో "సినిమారంగం'కు చెందినవి నాలుగు.

వుడ్‌హౌస్  అభిమానులంతా తమ అభిప్రాయాలను కలగలిపి ఆయన కథల్లో తలమానికంగా ఎన్నుకొన్న "అంకుల్ ఫ్రెడ్ ఫ్లిట్స్ బై' అన్న 1936 నాటి కథ ఈ సంపుటిలో "సోంబాబాయి వలస కాపురం" గా మొట్టమొదట కనిపిస్తుంది. మాతృకలోని అంకుల్ ఫ్రెడ్ అనుసృజనలో రావుబహదూర్ సోమేశ్వరరావుగా "అవతారం" ఎత్తుతాడు. తన అబ్బాయి అవతారంతో కలిసి తన చిన్ననాటి ఊరు కుందేరుకు విలాసంగా వెళ్ళి ఇరవై పేజీలూ, ఒక గంటా వ్యవధిలో "తన లౌక్యాన్నీ, బుద్ధికుశలతని, సమయస్ఫూర్తిని, చాకచక్యాన్ని" అలవోకగా ప్రదర్శించి పాఠకులను అలరిస్తాడు.

మొదటి భాగంలోని ఏడు కథల్లో నాలుగింట శశిరేఖ ముఖ్యపాత్ర ధారి. ఆమె తల్లి మహారచయిత్రి ప్రసూనాంబ  విస్మరించలేని కథావ్యక్తి. పెరిగి పెద్దయ్యాక సోంబాబాయి అంత గొప్పమనిషిగా రూపొందగల ప్రామిస్ వున్న శశిరేఖ  తాను  ఇష్టపడే  నరహరిని  కాకుండా తల్లి  సూచించి బాధించే వర్ధమాన రాజకీయ నాయకుడు ప్రసాద్, రచయితగా అపుడపుడే నిలదొక్కుకొంటున్న గంపా శేఖర్, ఏకపక్ష  ఆరాధకుడు దూడల దివాకర్, అవ్యాజ వ్యామోహి శేషగిరులను ఎంతో చాకచక్యంతో "తెల్లవారుఝాము పాలబండి"లు ఎక్కించిన వైనం కనిపిస్తుంది ఈ నాలుగు కథల్లో.

"విధి, "అదృష్టం" అన్న కథల్లో పాత్రలు పేరైనా వాటిల్లోని అనూరాధ, సరిత – శశిరేఖకు కజిన్లే. తండ్రి గోవర్ధనరావూ, జమీందారు నీలకంఠం – ఒకే తాను ముక్కలే. వెరసి ఈ రెండు కథలూ "తాత్విక దృష్టితో' చూస్తే మిగిలిన నాలుగు కథలకు దగ్గరి బంధువులే.

సినిమారంగపు నాలుగు కథల్లో రెండింట నరసరాజు, రాగిణిల  ఉదంతాలు  కనిపిస్తాయి. మరో కథ "కోతిచేష్టలు'లో వీళ్ళిద్దరూ పేర్లు మార్చుకొని కనకరాజు, సుభాషిణి అయ్యారా అనిపిస్తుంది. నాలుగోకథ "మీనా దేశ్‌పాండే తారాపథం' మొట్టమొదటి సోంబాబాయి కథలాగా మిగిలినవాటికి వేటికీ చెందని విలక్షణత గలది.

***

పరిమితుల దృష్ట్యా చూస్తే  అనువాదం సొంత రచన కన్న కష్టమైనది.

అనుసృజన అనువాదం కన్న మరింత మరింత కష్టమైన పని.

వుడ్‌హౌస్  కథల నేపథ్యం ఇంగ్లీషు గ్రామసీమలకూ, పట్టణాలకూ చెందినది. ఆయా రచనలను ఆంగ్లంలోనే చదువుకునేవాళ్ళకి అది అవరోధం కాకపోవచ్చు. ఇంగ్లీషు రానివాళ్ళ కోసమే ఈ తెలుగు ప్రయత్నం అనుకుంటే – అలాంటి పాఠకులు ఆయా పేర్లూ, ప్రాంతాలూ, ఆచార వ్యవహారాలతో మమైకం అయ్యే అవకాశం దాదాపు పూజ్యం. అందులోనూ ఆయా రచనలు హాస్యమూ, ఫార్సూ, శబ్ద అర్థాలంకారమయం అయినపుడు వాటిల్ని చదివే వాళ్ళకు అవి ఆకాశ పంచాంగాలు అయితీరుతాయి.

మరి వాటిల్ని అభిమానించి, వాటిల్ని తెలుగు మాత్రమే వచ్చినవాళ్ళకు తెలియజెయ్యాలని తపించే వారికి ఏమన్నా మార్గాంతరం ఉందా?! ఉంది!!

అనుసృజన.

గబ్బిట కృష్ణమోహన్ గత ఐదారేళ్ళుగా ఈ మార్గాన వెడుతున్నారు. విజయయాత్ర చేస్తున్నారు. ఈ పరంపరలో సరికొత్త మైలురాయి "సరదాగా మరికొంతసేపు'.

సోమేశ్వరరావు, గోవర్ధనరావు, గంపా శేఖర్, దూడల దివాకర్, శశిరేఖ, బండారు ప్రసూనాంబ, శేషగిరి, బాబ్జీ, అనూరాధ, శ్రీహరి, సరిత, జమీందార్ నీలకంఠం, నరసరాజు, కనకరాజు,రాగిణి, సుభాషిణి, రాజమాణిక్యం-ఉరఫ్-మీనా దేశ్‌పాండే – వీళ్ళ మాతృపాత్రలు ఆంగ్లదేశపు నేలకు చెందినవి అయినా, వీళ్ళంతా పదహారణాలు తెలుగు మనుషులు. గబ్బిటగారు ప్రాణప్రతిష్ట చేసిన మన మనషులు.

కథల్లోని "పానకుటీరాలు" మన సంస్కృతికి చెందినవి కాకపోయినా అనుసృజన నైపుణ్యమా అని పానకంలో యాలక పలుకుల్లానే ఉంటాయి.

"పెరట్లో హాయిగా కూర్చున్న కోడిపెట్టల్ని అదిలిస్తే రెక్కలు టపటపలాడిస్తూ పరిగెత్తినట్టు ఆడ వాళ్ళంతా బయటకి నడిచారు" (గుసగుసలు); "గుండెకు గాట్లుపడి ఆ గాట్లలోంచి గాలి బయట కొస్తున్నట్టుగా ప్రసూనాంబగారు నిట్టూర్చారు" (విశ్రాంతి చికిత్స); "అప్పుడే గుడ్డులోంచి బయటపడి వృత్తిలో ఓనమాలు దిద్దుకొంటోన్న వడ్రంగిపిట్ట చేసే చప్పుడులా ఉందది" (తల్లిగారి ఘనసత్కారం); "అది విని దివాకర్ చెట్లలోంచి దూసుకుపోయే గాలిలా మూలిగాడు" (తల్లిగారి ఘనసత్కారం) – ఇలాంటి అనే కానేక పదబంధాలూ, వాక్యాలూ అపురూపమైన దేశవాళీతనంతో గుబాళిస్తాయి. అనుసృజనకు అర్థాలు చెపుతాయి.


మూలభాషలో వుడ్‌హౌస్‌గారు ఏమని ఉంటారా అన్న కుతూహలం కలిగిస్తాయి.

ఇవన్నీ ఒక ఎత్తు – కృష్ణమోహన్ "తలాడించేవాడి కథ"లోనూ, "మిస్ మీనా దేశ్‌పాండే తారా పథం"లోనూ చూపించిన ప్రతిభ అమోఘం; అద్వితీయం.

తలాడించే భాగోతుల నరసరాజుకు ప్రేమాయణం గుంటదారుల్లో పడ్డప్పుడు మంచి కిక్కిచ్చే దానికోసం మనసు వెంపర్లాడినపుడు – అవి మద్యపాన నిషేధపు మంచిరోజులు – తనకు తెలిసిన ప్రదేశానికి వెళ్ళి తలుపు తట్టి "ఎవరికి ఎవరూ కాపలా బంధాలన్నీ నీకేలా" అంటూ కోడ్ పాట పాడతాడు. తలుపు తీసిన మనిషి "ఏం సినిమా?" అని అడిగితే "ఇంటికి దీపం ఇల్లాలే" అని, "దాహమేస్తోంది" అంటాడు. ఇది చదివాక మన మనసుకు కిక్కూ ఎక్కుతుంది. ఇంకా కావాలని దాహమూ వేస్తుంది.

ఏకచిత్ర అగ్రతార మీనా దేశ్‌పాండేగారి మాతృపాత్ర ఆంగ్లభాషలో ఏవేం పాటలు గానించిందో తెలియదుగానీ మన రాజమాణిక్యం (ఉరఫ్ మీనా దేశ్‌పాండే) – "పులకించని మది పులకించు" దగ్గర మొదలుపెట్టి "కల నిజమాయెగా కోరిక తీరెగా" దాకా ఓప్పదీ ఇరవై పాటలు పాడేసి "భళిరా గబ్బిటా!" అని పాఠకులు వీరతాడు వేసేలా చేస్తుంది.

***



వుడ్‌హౌస్ రాసినది సీరియుస్ సాహిత్యం గాకపోయినా దశాబ్దాల తరబడి, తరతరాల తరబడి పాఠకులను ఆకట్టుకొందన్న మాట నిజం.

ఏవిటా కారణం? ఏవిటా రహస్యం?

ఖచ్చితంగా చెప్పడం కష్టం.

ఎడ్వర్డియన్ యాసా, కవుల కొటేషన్లూ, అనేకానేక సాహితీ చమక్కులూ కలగలిపి తనదైన ఓ ప్రత్యేక భాషాశైలిని సృష్టించాడు వుడ్‌హౌస్. దాన్ని కామిక్ పొయెట్రీ అన్న వాళ్ళున్నారు. మ్యూజికల్ ప్రోజ్ అన్న వాళ్ళున్నారు. ఏదేమైనా భాష విషయంలో వుడ్‌హౌస్ రచనలు భాష పరిధుల్ని దాటుకుని వెళ్ళి కొత్త మైలురాళ్ళను పాతాయి అన్న విషయం దాదాపు అందరూ అంగీకరిస్తారు.

అయినా మూలప్రశ్న మరోరూపంలో మనల్ని వెంటాడుతూనే ఉంటుంది.

హాస్య, వ్యంగ్య, ఫార్సు రచనలకు కాలక్షేపమూ, ఉల్లాసమూ గలిగించడాన్ని మించిన పరమావధి ఉంటుందా?

దానికి రేలంగి సమాధానం చెప్పగలడు – పద్మనాభం చెప్పలేకపోయినా.

ఛార్లీ చాప్లినయితే ఢంకా బజాయించి, గుండెలు బద్దలుకొట్టి చెపుతాడు.

కానీ ఒక్కమాట.

వుడ్‌హౌస్ గురించి మాట్లాడుతూ "సాహితీ ప్రయోజనం" అంటూ వెళ్ళడం చాదస్తపు చర్చ అయి తీరుతుంది.

అయిర పుస్తకపు శీర్షికే ఆహ్వానిస్తోంది గదా:

"సరదాగా మరికొంతసేపు" వుడ్‌హౌస్‌తో గడపమని …

ఇక ఆలస్యం ఎందుకూ – గబ్బిట వుడ్‌హౌస్ దగ్గరికి వెళదాం ..

*

రచన

[దాసరి అమరేంద్ర]


## Share on

- [Facebook]
- [Twitter]


- [Pinterest]
- [Google +]
- [LinkedIn]
- [Email]

ఇవీ చదవండి

[ఒక యుద్ధస్వరం కొనకంచి "మంత్రలిపి"]




[అమాయకత్వం కోల్పోతున్న కొత్త జీవితాల కథలు](#)




["వెతికాను నిన్ను వెతలో /వెతుకుతాను వెతను నీలో!"](#)

## 4 Comments

- *Sashank* says:
  [December 17, 2015 at 9:36 pm](#)

  "వుడ్‌హౌస్ గురించి మాట్లాడుతూ "సాహితీ ప్రయోజనం" అంటూ వెళ్ళడం చాదస్తపు చర్చ అయి తీరుతుంది"

  —-
  తెలుగులో విమర్శ మరణించిన చాన్నాళ్ళకు ఇప్పుడు సమీక్షల పేరుతో వస్తున్న భజన వ్యాసాలకు – కొంత దూరంగా జరిగి బాగా రాశారు. భజనల్లో పొగిడించుకున్న వారికీ , పొగుడుతున్న వారికీ తప్ప ఎవరికీ ఏ ఆనందం కలగదు. అందుకు ఉదాహరణగా ఈమధ్యన ప్రముఖ విమర్శకులుగా పేరుపడి సారంగలో కూడా రాస్తున్న పొగడ్తా వ్యాసాలను చదవండి. పై వ్యాసం అందుకు భిన్నంగా ఉందని చెప్పక తప్పదు.

  -శశాంక

  [Reply](#)

  - *amarendra* says:
    [December 18, 2015 at 10:07 pm](#)

    thanksandii శశాంక గారూ

Reply

- కె.కె. రామయ్య says:

  December 18, 2015 at 7:34 pm

  పి.జి. వుడ్‌హౌస్ కథలని అభిమానించి, వాటిల్ని తెలుగు మాత్రమే వచ్చినవాళ్ళకు తెలియజెయ్యాలని తపించి వుడ్‌హౌస్ పదకొండు కథలు "మరికొంత సేపు" గా అనుసృజించిన ( మక్కీకి మక్కీ అనువాదంగా కాకుండా అనుసృజించిన ) గబ్బిట కృష్ణమోహన్ గారికి, పుస్తకాన్ని సోదాహరణంగా సమీక్షించిన దాసరి అమరేంద్ర సార్ కి సెనర్లు.

  వుడ్‌హౌస్ "ఎన్నో రాశాడు. కానీ ఏది రాసినా – ఎంత వేగంగా రాసినా – కృషి చేసి రాశాడు. నాణ్యతను వదలలేదు. విజయవంతంగా రాశాడు " ఎంతచక్కగా చెప్పారు అమరేంద్ర సార్.

  Reply

  - *amarendra* says:

    December 18, 2015 at 10:08 pm

    థాంక్స్ కోదండరామయ్య గారూ…బావున్నారా !

    Reply

## మీ మాటలు

Your email address will not be published. Required fields are marked *

Comment

Name *

Email *

Website

Enable Google Transliteration.(To type in English, press Ctrl+g)

Post Comment

Notify me of follow-up comments by email.

Notify me of new posts by email.

## Latest Posts

- 


[Columns ఓరి బ్రహ్మ దేవుడా..!]



- [కథా సారంగ కలలో మనుషులు]



- [కథాసమయం "విముక్త" పోరాటం ఎంత వరకు?!]

- 


[కథన కుతూహలం ఇంతకీ క్లుప్తత అంటే ఏమిటి?]

- 

[తరంగ](#) [స్టాండింగ్ టాల్](#)



- [My Space](#) [శాపగ్రస్తులు జర్నలిస్టులు!](#)



- [చిన్న కథ](#) [సగంమనిషి](#)

- [Vinod's Notebook](#) [నాగరికతకి వెనకడుగు లేదు!](#)

-

['పాండిచ్చేరి' తమిళతల్లి మేఖలాభరణం 'మణిమేఖల'](#)

- [అద్దం లో నెలవంక ఒక్కో అక్షరానికి ఓ నెత్తుటి బొట్టు ఇచ్చి…](#)

## Featured Posts



కలలో మనుషులు

-
-

## Most Commented

- *232* [బుక్కెడు బ��…](#)
- *193* [కలాం: హారతి�…](#)
- *117* [వాట్ ఫాల్! …](#)
- *96* [రంగనాయకమ్మ…](#)
- *91* [నేల మీద నమ్�…](#)
- *86* [కలాం వెనక వ�…](#)
- *72* [తనదే ఆ ఆకాశ�…](#)
- *62* [తెలుగు సిన��…](#)
- *61* [మల్లీశ్వరి…](#)
- *59* [శిశిరానంతర…](#)

## ఈమెయిలు ద్వారా అనుసరించండి

Email Address

Subscribe

## మీ మాటలు

1 **THIRUPALU** ఓరి బ్రహ్మ దేవుడా..!

- రాత ఏ లిపిలో రాస్తున్నాడు బ్రహ్మదేవుడు! వాడికో లిపి ఉందేమో అందుకే ఎవరికీ అర్థం కాదు, రాజకీయ నాయకులకు తప్ప. అమెరికోడికి తప్పా, వాడి పాదాలకు కడుగుతున్న దళారులకు తప్ప !

2 వనజ తాతినేని సగంమనిషి

- బావుంది. బాగా వ్రాసారు .

3 వనజ తాతినేని కలలో మనుషులు

- గుండె బరువైంది. మన చుట్టూ ఉన్న ప్రపంచం తెలియనివాళ్ళు నిరక్షరాస్యులు లక్షల మంది ఉన్నారు. చదువుకోవాలంటే తల్లిదండ్రులు చదువుకోవాలని సర్కార్ బడులలో కూడా రూల్స్ పెడితే ఏ పేదోడి బిడ్డా బడి మెట్లు ఎక్కడు. నాగరికుల మీద రోతేసి పోయే వాస్తవ…

4 **Sashank** అమాయకత్వం కోల్పోతున్న కొత్త జీవితాల కథలు

- రచయితలకు ప్రోత్సాహం అవసరమని అప్పుడు నేను రాస్తున్న ఒక వారం వారం శీర్షికలో ఆ కథ గురించి రాశాను. --- వేణుగోపాల్ రాసిన సుదీర్ఘ వ్యాసం వల్ల కుప్పిలి పద్మ కథల గొప్పతనం తెలుస్తోంది. విశేషమేమంటే కుప్పిలి పద్మ కథలు పరస్పరం…

5 **M Sagar Kumar** శాపగ్రస్తులు జర్నలిస్టులు!

- జర్నలిస్టుల జీవితాన్ని ఆవిష్కరించినందుకు థాంక్స్ కూర్మనాధ్ గారు.

6 **DR C V R Mohan** చావుపుటక లేనిదమ్మ నేస్తమన్నది…!

- లుడ్విగ్' ఆ స్టైనా (సెక్ సెల్లుయులై టిస్) ఆ రోజుల్లో తాకే వారు కారు.

7 **Gurrala mahesh** శాపగ్రస్తులు జర్నలిస్టులు!

- సర్.. మీ అనుమతి లేకుండా ఈ అంశాన్ని కాపీ చేసి మా whatsapps గ్రూప్ లో మీ పేరుతో పేస్టు చేశాను .. జర్నలిస్ట్ ల సమస్యలపై అర్థవంతమైన చర్చ జరిగింది .. ధన్యవాదాలు..

8 **amarendra** మనింటికి వుడ్‌హౌస్ వచ్చిన వేళా…

- థాంక్స్ కోదండరామయ్య గారూ…బావున్నారా !

9 **amarendra** మనింటికి వుడ్‌హౌస్ వచ్చిన వేళా…

- thanksandii శశాంక గారూ

10 **Y RAJYALAKSHMI** కవిత్వం మైమరుపు కాదు, ఒక ఎరుక : లాలస

- ఎడిక్టెడ్ టు లివ్ - హౌ ట్రు

11 తాళ్లూరి వెంకట రావు [నూరేళ్ళ రజని: పాట ఆయన ఎగరేసిన పావురం!]

- మైథిలి గారూ! రజనీ గారి గురించి చాలా చక్కని వ్యాసం అందించిన మీకు ధన్యవాదాలు.! అనవసర తాపత్రయాలు లేని జీవనం - ఎంత చక్కగా సెలవిచ్చారు మన తెలుగు ఠాగోర్ గారి గురించి. రజనిగారు అల్లగే బాలాంత్రపు వెంకట రావు గార్లు…

12 **nagendra sai** [శాపగ్రస్తులు జర్నలిస్టులు!]

- ఆత్మసంతృప్తితో అలా బతికేస్తున్నాం. అలా అని మనసును సరిపుచ్చుకోకపోతే.. బతకలేం. రాయడం తప్ప ఇంకేమీ రాదు. ఒక్కోసారి.. భవిష్యత్తు తలుచుకుంటే భయం వేస్తుంది. మరోసారి.. మనమీద మనకే జాలేస్తుంది. రాయడం తప్ప ఇంకేమైనా వచ్చా.. ? అని ఎవరైనా అడిగితే.. చెప్పేందుకు…

13 భాస్కర్ పొనగంటి [ ఓరి బ్రహ్మ దేవుడా..!]

- బెమ్మ రాతెప్పుడూ ఇంతే వోలికీ తెల్వ దాయె!

14 కె.కె. రామయ్య [మనింటికి వుడ్‌హౌస్ వచ్చిన వేళా…]

- పి.జి. వుడ్‌హౌస్ కథలని అభిమానించి, వాటిల్ని తెలుగు మాత్రమే వచ్చినవాళ్ళకు తెలియజెయ్యాలని తపించి వుడ్‌హౌస్ పదకొండు కథలు "మరికొంత సేపు" గా అనుసృజించిన ( మక్కీకి మక్కీ అనువాదంగా కాకుండా అనుసృజించిన ) గబ్బిట కృష్ణమోహన్ గారికి, పుస్తకాన్ని సోదాహరణంగా సమీక్షించిన…

15 **K V R MAHENDRA** [కలలో మనుషులు]

- Village life ni transparent ga establish chesav.. Shaili baagundi. Keep it up Vamshi 👍

16 **Allam Krishna Vamshi** [కలలో మనుషులు]

- థాంక్యూ మామా.. :)

17 **Allam Krishna Vamshi** [కలలో మనుషులు]

- థాంక్ యూ అన్నా

18 **Allam Krishna Vamshi** [కలలో మనుషులు]

- కృతజ్ఞ్యతలు రజినీ గారు..

19 **Allam Krishna Vamshi** [కలలో మనుషులు]

- తప్పకుండా నిలబెట్టుకుంటాను సర్.. థాంక్యూ సో మచ్..

20 **Allam Krishna Vamshi** [కలలో మనుషులు]

- థాంక్యూ సర్..

21 **Allam Krishn Vamshi** [కలలో మనుషులు]

- చాన చాన ధన్యవాదాలు బాలకృష్ణ గారూ.. మనస్ఫూర్తిగా కృతజ్ఞ్యతలు..

22 **Madhu** [ఇంతకీ క్లుప్తత అంటే ఏమిటి?]

- అనిల్ గారు, మంచి వ్యాసం అందించారు. అభినందనలు!!

23 **Allam Krishna Vamshi** కలలో మనుషులు

- Thank You Sandeep... :)

24 **123Telangana** కలలో మనుషులు

- చదువు , సంస్కారం ,నాగరికత , మనుషులు అంతా కథ తో చెప్పావు వంశీ . గుడ్ లక్ .

25 **bollojubaba** కవిత్వం మైమరుపు కాదు, ఒక ఎరుక : లాలస

- మంచి కవిత్వం

## More Stories

అమ్మ…

మాగ్జిమ్ గోర్కీ అనువాదం: నౌడూరి మూర్తి "ప్రతి తల్లీ మృత్యువుకి వ్యతిరేకమే. అంతే కాదు, ప్రజల ఇళ్ళల్లోకి మృత్యువును జొప్పించే హస్తాలన్నా, తల్లులందరికీ ద్వేషమూ, కోపమే." అప్పటికి చాలా…

ఈమెయిలు ద్వారా అనుసరించండి

Email Address

Email Address

Subscribe

సారంగ సారథులు

అఫ్సర్

కల్పనా రెంటాల

రాజ్ కారంచేడు

రచయితలకు సూచనలు

'సారంగ' వెబ్ వార పత్రిక ముఖ్య లక్ష్యం ఉత్తమ స్థాయి సాహిత్యాన్ని ప్రచురించడం, ప్రోత్సహించడం! మీ రచన ను తప్పనిసరిగా యూనీకోడ్ లో కంపోజ్

చేసి పంపండి. పంపే ముందు మీరు ఒకటికి రెండు సార్లు ఎడిట్ చేసుకోండి. అచ్చు తప్పులు లేకుండా చూసుకోండి. అలాగే, 'సారంగ'లో ప్రచురితమయిన ప్రతి రచన పైనా మీరు కేవలం ప్రశంసలే కాదు, సునిశితమయిన / అర్థవంతమయిన విమర్శ కూడా చేయండి […]

## Featured Posts



కలలో మనుషులు

శీర్షికలు

" కథలు ఎలా ఉండాలి అనే ప్రశ్న కు కారా గారి కథల నుండి సమాధానం" "కృష్ణ" పక్షం 'తెర'చాప 'పాఠక'చేరి 'పాద'యాత్ర ' పురా'గమనం 'మా మనసులో మాష్టారు.' 'సోల్' కబుర్లు Analogue Columns From The Editor My Space Uncategorized Untold stories Vinod's Notebook గూడెం చెప్పిన కథలు అక్కడి మేఘం అక్షరాల వెనుక అద్దం లో నెలవంక అనునాదం అనువాద నవల అపురూప చిత్రాలు అమెరికాంతరంగం ఆత్మీయం ఇతర ఇస్మాయిల్ తో ఇష్టంగా... ఈదేసిన గోదారి ఈ వారం కబురు ఒక కప్పు కాఫీ ఓ కురుక్షేత్ర సైనికుడి డైరీ ఓల్గా సీరియల్ నవల కథ కథన కుతూహలం కథన రంగం కథాచిత్రం కథానిలయం కథాసమయం కథా సారంగ కారా తో కబుర్లు కారా స్పెషల్ కార్టూ'నిజం' కైఫియత్ కొత్త పుస్తకం

గతవర్తమానం గాజు కెరటాల వెన్నెల గుప్పెడు అక్షరాలు చరిత్ర ఆల్బమ్ చిత్రయాత్ర చిన్న కథ చెప్పని కథ ఛానెల్ 24/7 తరంగ తానా కబుర్లు తోకచుక్కలు తోట రాముడి పేజీ దీపశిఖ దృశ్యాదృశ్యం నడుస్తున్న కథ నవలాలోకం నాటా నాట్స్ కబుర్లు న్యూ మ్యూజింగ్స్ పతంజలి చూపు పసిఫిక్ మజిలీ కథలు పాట వెంట పయనం పుస్తకావిష్కరణ ప్రకటన ప్రత్యేకం బతుకు వెతుకులాట బాపు మరో వైపు మరో సారి కా.రా. కథల్లోకి… మర్చిపోయిన ఉత్తరం మల్లెపందిరి మోహనం యవనిక యాత్రాస్మృతి రంగు రంగుల జ్ఞాపకాలు రచ్చబండ రాగం-తానం-పల్లవి రాగం - తానం - పల్లవీ రాజ్ కాలమ్ రెక్కల గుర్రం లేఖా సాహితి వంగూరి కాలమ్ వంగూరి జీవిత కాలమ్ విహార యాత్రా స్పెషల్ వీక్లీ సీరియల్ వెంటాడే పద్యం వెల్తురు పిట్టలు షెహనాయ్ సంవేదన సానివాడల సంభాషణలు సుస్వరం స్మరణ

పాత సంచికలు

పాత సంచికలు Select Month

సారంగ రచయితలు

'నడుస్తున్న కథ' టీమ్ 'మో' 'సారంగ' సంపాదకులు -పిన్నమనేని మృత్యుంజయరావు Elanaaga/ Vattikota Alwaru Swamy Mamata Vegunta Nandana Reddy Raj Karamchedu అక్కంపేట ఇబ్రహీం అచ్యుత సునీత

అట్టాడ అప్పల్నాయుడు అనంతు అనంతు/ అడోనిస్ అనంత్ అనామకుడు/ అనిల్ అట్లూరి అనిల్ అట్లూరి

అనిల్ ఎస్. రాయల్ అనిల్ డ్యాని అనిల్ ప్రసాద్ లింగం. అనిల్ బత్తుల అనిల్ బత్తుల/ అపర్ణా తోట అనిల్ రాయల్/ షరీఫ్

అనురాధ నాదెళ్ళ అనూరాధ నాదెళ్ళ అన్నవరం అన్నవరం దేవేందర్ అన్వర్ అన్వీక్ష

అన్వీక్ష నీలం

అపర్ణ తోట అప్పారావు పంతంగి అఫ్సర్ అమర్ అహమ్మద్ అరణ్యకృష్ణ అరణ్య కృష్ణ అరిపిరాల సత్యప్రసాద్

అరుంధతి రాయ్ అరుణ నారదభట్ల అరుణా పప్పు అరుణ్ బవేరా

అరుణ్ సాగర్

అరుణ్‌సాగర్ అల్లం కృష్ణ చైతన్య అల్లం కృష్ణ వంశీ అల్లం రాజయ్య అల్లం వంశీ అవినేని భాస్కర్

అవ్వారి నాగరాజు ఆంధ్రుడు ఆకెళ్ళ రవిప్రకాష్ ఆకెళ్ళ రవి ప్రకాష్ ఆక్రోశ్ ఆటా ఆదిత్య ఆరి సీతారామయ్య

ఆరీఫ్ రజా/సృజన్ ఆరీఫ్ రాజా/ సృజన్

ఆర్.ఎం. ఉమామహేశ్వర రావు ఆర్.దమయంతి ఆర్. యం. ఉమా మహేశ్వర రావు ఆర్. రాఘువ రెడ్డి ఆర్. శర్మ దంతుర్తి

ఆల్ఫోన్స్ డాడెట్/

ఆల్బర్ట్ కామూ/ నౌడూరి మూర్తి ఆస్కార్ వైల్డ్/నౌడూరి మూర్తి ఆహ్వానితుడు ఇండస్ మార్టిన్ ఇంద్రగంటి మాధవి

ఇంద్రగంటి శ్రీకాంత శర్మ

ఇక్బాల్ చంద్ ఇస్మత్ చుగ్తాయ్/ కె.బి. గోపాలం ఇస్మాయిల్ పెనుకొండ ఉమా నూతక్కి ఉమా మహేశ్వర రావు ఉషా యస్ డానీ

ఉషారాణి నూతులపాటి ఊడుగుల వేణు

ఎ.ఎం.ఆర్.ఆనంద్ ఎ . కె. ప్రభాకర్ ఎ.వి. రమణమూర్తి ఎ.వి. రమణ మూర్తి ఎం. ఎస్.నాయుడు ఎం.నారాయణ శర్మ

ఎండ్లూరి మానస ఎండ్లూరి సుధాకర్ ఎన్. రజని ఎన్ ఎం రావ్ బండి ఎన్ వేణుగోపాల్ ఎమ్. శ్రీధర్ ఎమ్వీ రామిరెడ్డి

ఎలనాగ

ఎలనాగ/ రిచర్డ్ రైప్ ఎల్. ఆర్. స్వామి ఎస్ .ఆర్.శంకరన్/ పి.సత్యవతి ఎస్.గోపీనాథ్ రెడ్డి ఎస్. నారాయణస్వామి

ఎస్.హరగోపాల్ ఏ.వి. రమణ మూర్తి ఏల్చూరి మురళీధరరావు

ఏశాల శ్రీనివాస్/ అనిసెట్టి రజిత ఒమ్మి రమేష్‌బాబు ఓదెల వెంకటేశ్వర్లు ఓల్గా క.నా.వెం.మ.వర్మ కందికొండ

కందుకూరి రమేష్ బాబు

కట్టా శ్రీనివాస్ కణ్ణగి కత్తి మహేష్ కత్తి మహేష్ కుమార్ కథాకోకిల కర్లపాలెం హనుంతరావు

కర్లపాలెం హనుమంతరావు కల్పనా రెంటాల కల్పనారెంటాల కల్లూరి భాస్కరం కళ్యాణి తాళ్ళూరి
కవితా చక్ర
కవిని ఆలూరి కవియాకుబ్ కవి యాకూబ్ కాంటేకర్ శ్రీకాంత్ కాత్యాయనీ విద్మహే కార్టూనిష్టు రాజు కార్టూనిస్ట్ రాజు
కార్టూనిస్ట్ రాజు
కార్తీక్ సాయిరాం కాశి రాజు కాసుల లింగా రెడ్డి కిన్నెర శ్రీదేవి కిరణ్ గాలి కిరణ్ ప్రభ కుప్పిలి పద్మ కుమార్ కూనపరాజు
కూనపరాజు కుమార్
కూరెళ్ళ స్వామి కూర్మనాథ్ కూర్మనాధ్ కృపాకర్ మాదిగ కృష్ణ కృష్ణ చైతన్య అల్లం కృష్ణ జ్యోతి కృష్ణ మోహన్ బాబు
కృష్ణమోహన్ బాబు కృష్ణవల్లి కృష్ణ వేణి కృష్ణుడు కె.ఎస్.వి.ఎం.వర్మ
కె. గీత
కె.పి. అశోక్ కుమార్ కె.పి.రామనున్ని కె.బి.గోపాలం కె. మమత కె.యన్. మల్లీశ్వరి కె. లలిత కె. శ్రీదేవి కె. శ్రీనివాస్
కె.సుభాషిణి కెక్యూబ్ వర్మ కే.శ్రీదేవి కేక్యూబ్ వర్మ
కేతవరపు రాజ్యశ్రీ కేతు విశ్వనాథరెడ్డి కేథరిన్ హెలెన్ స్పెన్స్ కేథరీన్ మేన్స్ ఫీల్డ్ కే వీ కూర్మనాథ్ కొండముది సాయికిరణ్
కొండముది సాయికిరణ్ కుమార్ కొండేపూడి నిర్మల కొట్టం రామకృష్ణా రెడ్డి
కొత్త రఘునాథ్
కొరతబోయిన జానకి కొలకలూరి ఇనాక్ కొల్లూరి సోమశంకర్ కొల్లూరి సోమ శంకర్ కోగంటి విజయ్
కోడీహళ్ళి మురళీమోహన్
కోడూరి విజయకుమార్ కోడూరి విజయ కుమార్ కోడూరి విజయ్ కుమార్ కోవెల సుప్రసన్నాచార్య
కోసూరి ఉమా భారతి కోసూరి ఉమాభారతి
కోసూరు ఉమాభారతి క్రాంతి శ్రీనివాస రావు క్రిష్ణ వేణి ఖాజా ఖ్వాన్ బాప్/ఎలనాగ గంటి ప్రసాద్ గంటేడ గౌరునాయుడు గమన
గరిమెళ్ళ నారాయణ గుడ్లదొన సరోజినీదేవి గుల్జార్/నిషిగంధ గుల్జార్/ నిషిగంధ
గూడూరు మనోజ గొరుసు జగదీశ్వర రెడ్డి గొర్తి సాయి బ్రహ్మానందం గోర్కీ/ నౌడూరి మూర్తి గౌరీ కృపానందన్
ఘంటశాల నిర్మల చందు తులసి చందూ చంద్ర కన్నెగంటి చంద్రలత చంద్రశేఖర్ ఇండ్ల
చలసాని ప్రసాద్ చాంద్ చాగంటి తులసి
చింతకింది శ్రీనివాసరావు చింతలచెరువు సువర్చల చిత్ర చినవీరభద్రుడు చిన వీరభద్రుడు చైతన్య పింగళి జగద్ధాత్రి
జయశ్రీ నాయుడు జయశ్రీనాయుడు జాక్ లండన్

జాన్ హైడ్ కనుమూరి జి.ఎన్.కె.వర్మ జి.ఎస్. రామ్మోహన్ జి. మనోజ జి. వెంకట కృష్ణ జి. వెంకటకృష్ణ

జి. వెంకట రామయ్య జి.వెంకటకృష్ణ జి. సత్యశ్రీనివాస్ జి ఎస్ రామ్మోహన్ జి.ఎస్. లక్ష్మి జూకంటి జూకంటి జగన్నాథం

జె. ఎల్. రెడ్డి జెజ్జాల కృష్ణ మోహన రావు

జొన్నలగడ్డ రామలక్ష్మి జ్యోతి వలబోజు ఝాన్సీ పాపుదేశి టాగోర్ టి. కృష్ణాబాయి టి. చంద్రశేఖర రెడ్డి టి. చంద్రశేఖర్ రెడ్డి

టి. లలిత ప్రసాద్

డా. అమ్మంగి వేణుగోపాల్ డా.కాసుల లింగారెడ్డి డా. కేశవరెడ్డి డా. కోగంటి విజయ బాబు డా. చింతకింది శ్రీనివాసరావు

డా. నారాయణ గరిమెళ్ళ

డా. నీరజ అమరవాది డా. పసునూరి రవీందర్ డా.పసునూరి రవీందర్ డా.పి.బి.డి.వి.ప్రసాద్ డా. పుట్ల హేమలత

డా.పులిపాటి గురుస్వామి. డా. రాయదుర్గం విజయలక్ష్మి డా. రాయదుర్గం విజయ లక్ష్మి

డా. విజయ బాబు కోగంటి డాక్టర్ కె. శ్రీదేవి డాక్టర్ కే. శ్రీదేవి

డాక్టర్ దార్ల వెంకటేశ్వర రావు డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ వాణి దేవులపల్లి డాక్టర్ సుమనశ్రీ డాక్టర్ పసునూరి రవీందర్ డి.గోపి

తాడికొండ కె. శివకుమార శర్మ తాయమ్మ కరుణ తిలక్ బొమ్మరాజు తుమ్మూరి రాం మోహన్ రావు తృష్ణ

తెలంగాణా సాహిత్యంపై చర్చ త్రిపుర దగ్గుమాటి పద్మాకర్ దగ్గుమాటి పద్మాకర్ రెడ్డి దర్భశయనం శ్రీనివాసాచార్య/ అఫ్సర్

దాట్ల దేవదానం రాజు దాట్ల లలిత దాము దాము

దాము/ సాయి పద్మ

దాలప్ప తీర్థం దాసరాజు రామారావు దాసరి అమరేంద్ర దేవరకొండ సుబ్రహ్మణ్యం దేవిప్రియ దేవీప్రియ దేశరాజు

నందకిశోర్ నంద కిషోర్ నక్షత్రం వేణుగోపాల్

నరిసెట్టి ఇన్నయ్య నరేష్ నున్నా

నలిమెల నలిమెల భాస్కర్/ నారాయణ శర్మ నల్లూరి రుక్మిణి నవీన్/ కేయల్వీ ప్రసాద్ నాగరాజు అవ్వారి నాగరాజు రామస్వామి

నామాడి శ్రీధర్ నామాల మురళీధర్ నామిని నారాయణ గరిమెళ్ళ నారాయణ శర్మ నారాయణ స్వామి

నారాయణస్వామి నారాయణస్వామి వెంకటయోగి నారాయణ స్వామి వెంకట యోగి

నారాయణస్వామి వెంకట యోగి నారాయణ స్వామి వెంకటయోగి నిడదవోలు మాలతి నిశీధి నిషిగంధ

నీరజ అమరవాది

నీరుకొండ అనూష నౌడూరి మూర్తి నౌడూరి మూర్తి / సాకి పతంజలి పద్మవల్లి పరేశ్ ఎన్ దోశి పలమనేరు బాలాజీ

పసునూరు శ్రీధర్ బాబు

పాపినేని శివశంకర్ పాపుదేశి ఝాన్సీ పారుపల్లి శ్రీధర్ పాలపర్తి ఇంద్రాణి పాలపర్తి జ్యోతిష్మతి పి.కె.జయలక్ష్మి పి. మోహన్ పి. వరలక్ష్మి పి. విక్టర్ విజయ్ కుమార్ పి. సత్యవతి పింగళి చైతన్య పిన్నమనేని మృత్యుంజయ రావు పున్నా కృష్ణమూర్తి పులికొండ సుబ్బాచారి పుష్యమి సాగర్ పూడూరి రాజిరెడ్డి పూర్ణిమా సిరి పెద్దింటి అశోక్ కుమార్ పెరుగు రామకృష్ణ పోపూరి సురేష్ బాబు ప్రజ్ఞ ప్రజ్ఞ వడ్లమాని ప్రణయరాజ్ వంగరి ప్రభాకర్ మందార ప్రవీణ కొల్లి ప్రవీణా కొల్లి ప్రసాదమూర్తి ప్రసాద మూర్తి ప్రసాద్ అట్లూరి ప్రసూన రవీంద్రన్ ప్రసూనా రవీంద్రన్ ప్రాతినిధ్య ప్రియ కారుమంచి ఫణిహారం వల్లభాచార్య ఫణీంద్ర బండ్ల మాధవరావు బండ్లమూడి స్వాతికుమారి బత్తుల ప్రసాద్ బత్తుల రమాసుందరి బద్రి నర్సన్ బమ్మిడి జగదీశ్వర రావు బమ్మిడి జగదీశ్వరరావు బాలగోపాల్/ నౌడూరి మూర్తి బాల సుధాకర్ మౌళి బాలసుధాకర్ మౌళి బాలాసుధాకర్ మౌళి బి.అనూరాధ బి. నర్సన్ బి. యల్. నారాయణ బి.వి.వి.ప్రసాద్ బి. హరిత బివివి ప్రసాద్ బుద్ధి యజ్ఞమూర్తి బుద్ధి యజ్ఞ మూర్తి బూర్ల చంద్రశేఖర్ బెజ్జారపు రవీందర్ బెల్లంకొండ లోకేష్ శ్రీకాంత్ బేతవోలు రామబ్రహ్మం బొలిమేరు ప్రసాద్ బొల్లోజు బాబా భగవంతం భరద్వాజ్ వెలమకన్ని భవాని ఫణి భవానీ ఫణి భాను కిరణ్ కేశరాజు భానుకిరణ్ కేశరాజు భాస్కరం కల్లూరి భాస్కర్. కె భాస్కర్ కూరపాటి భాస్కర్ కొండ్రెడ్డి భువనచంద్ర భువన చంద్ర మంచికంటి మండువ రాధ మంథా భానుమతి మందపాటి సత్యం మడిపల్లి రాజ్‌కుమార్ మణి వడ్లమాని మద్దిపాటి కృష్ణారావు మద్దుకూరి చంద్రహాస్ మధు చిత్తర్వు మధు పెమ్మరాజు మధురాంతకం నరేంద్ర మధురాంతకం రాజారాం మనోజ్ఞ ఆలమూరు మన్నం సింధుమాధురి మన్నం సింధు మాధురి మన్నెం సింధు మాధురి మమత. కె. మమత కొడిదెల మమత వేగుంట మల్లిపురం జగదీష్ మల్లెల నరసింహామూర్తి మహమూద్

మహమూద్ దర్వీష్/ఎన్. వేణు గోపాల్ మహమ్మద్ ఖదీర్ బాబు మహేష్ కుమార్ కత్తి మానస చామర్తి మామిడి అమరేందర్ మామిడి హరికృష్ణ మాయా ఏంజిలో మిత్రబిందు ముకుంద రామారావు ముళ్ళపూడి సుబ్బారావు మూగవాడి పిల్లనగ్రోవి మూలా సుబ్రహ్మణ్యం మృత్యుంజయ్ మెర్సీ మార్గరెట్ మెహర్ మేడి చైతన్య మైథిలి అబ్బరాజు మైథిలీ అబ్బరాజు మొయిద శ్రీనివాస రావు మొయిద శ్రీనివాసరావు మోహన కృష్ణ ఇంద్రగంటి మోహనతులసి మోహన తులసి మోహన్ రావిపాటి మోహన్ రుషి మోహిని కంటిపూడి యం.యస్.కె.కృష్ణ జ్యోతి యండమూరి యాకూబ్ యాజి యెనికపాటి కరుణాకర్ రంగనాయకమ్మ రఘు మాందాటి రమణజీవి రమణ యడవల్లి రమా సరస్వతి రమాసుందరి రమా సుందరి రమాసుందరి బత్తుల రవి పాడి రవి బడుగు రవి వీరెల్లి రాంప్రసాద్ అను ఎమ్వీయల్ గారబ్బాయి రాఘవ రెడ్డి రాజవరం ఉష రాజశేఖర్ గుదిబండి రాజారామ్.టి రాజారామ్ తుమ్మచర్ల రాజేంద్ర కుమార్ దేవరపల్లి రాజేష్ యాళ్ల రాజేష్ యాళ్ళ రాజ్ కారంచేడు రాజ్యలక్ష్మి రాధ మండువ రాధిక రామతీర్థ రామాచంద్ర మౌళి రామా చంద్రమౌళి రామా చంద్ర మౌళి రాళ్ళబండి శశిశ్రీ రావూరి భరద్వాజ రావూరి భరద్వాజ గారికి నివాళి రెంటాల జయదేవ రెడ్డి రామకృష్ణ రేఖా జ్యోతి రేఖాజ్యోతి రేణుక అయోల రేణుకా అయోల రోహిత్ ల.లి.త లక్ష్మణ్ ఆదిమూలం లక్ష్మీ రాఘవ లక్ష్మీ శైలజ లలిత లాలస లాలస/ సాయి పద్మ లాలస వంగూరి చిట్టెన్ రాజు వంశీ కృష్ణ వంశీకృష్ణ వంశీధర్ రెడ్డి వడ్డేపల్లి కృష్ణ వనజ తాతినేని వనజా వనమాలి వరవరరావు వరవర రావు వర్చస్వి వర్మ కలిదిండి వల్లూరిపల్లి శాంతి ప్రబోధ వసంత లక్ష్మి వసంత లక్ష్మి. పి వాడ్రేవు చినవీరభద్రుడు వాడ్రేవు వీరలక్ష్మి దేవి వాడ్రేవు వీరలక్ష్మీదేవి వాణి కొరటమద్ది వాధూలస వాయుగుండ్ల శశికళ వాయుగుండ్ల శశి కళ వారణాసి భాను మూర్తి రావు వారణాసి నాగలక్ష్మి వాషింగ్టన్ ఇర్వింగ్ / నౌడూరి మూర్తి వాసా ప్రభావతి వాసుదేవ్ వి. తమస్విని వి.వి. వి . శాంతిప్రబోధ

వి. శాంతి ప్రబోధ వి. శివరామకృష్ణ వికాస్ విజయ కర్రా విజయ్ కుమార్ ఎస్వీకే విజయ్ కోగంటి విజయ్ గజం వినోదిని వినోద్ అనంతోజు విన్నకోట రవిశంకర్ విప్లవ్ విమల విమలా శాంతి సాహిత్య సాంఘిక సేవా ట్రస్టు విలాసాగరం రవీందర్ వివిన మూర్తి విహారి వెంకట సిద్దారెడ్డి వెంకట్ శిద్దారెడ్డి వెంకట్ సిద్దా రెడ్డి వెంకట్ సిద్దారెడ్డి వెంకట్ సిధారెడ్డి వెల్దండి శ్రీధర్ వెల్లంపల్లి అవినాష్ వేంపల్లె షరీఫ్ వేణు వేణుబాబు మన్నం వేమూరి వేంకటేశ్వరరావు వేలూరి వెంకటేశ్వర రావు వేలూరి వేంకటేశ్వర రావు వై. కరుణాకర్ వై. వి.ఆర్. శ్రీనివాస్ వై.వి. రమణ వైరముత్తు/ అవినేని భాస్కర్ వైవీ రమణ వొమ్మి రమేష్ బాబు వోల్టేర్/ పి.మోహన్ శరత్ కుమార్ గడ్డమీది శశిశ్రీ శాంత గోఖలే శాంత సుందరి శాఖమూరు రామగోపాల్ శారద శారద శివపురపు శివ బండారు శివరామకృష్ణ శివారెడ్డి శివుడు శివ్ శేషభట్టర్ రఘు శైలజా చందు శ్యాం మోహన్ శ్రీ అట్లూరి శ్రీకాంత్ శ్రీకాంత్ కాంటేకర్ శ్రీనివాసు గద్దపాటి శ్రీనివాసులు బసాబత్తిన శ్రీనివాస్ వాసుదేవ్ శ్రీపతి పండితారాధ్యుల దత్తమాల శ్రీరమణ శ్రీరాం శ్రీరాం కణ్ణన్ శ్రీరామోజు హరగోపాల్ శ్రీరామ్ శ్రీరామ్ కన్నన్ శ్రీలేఖ షంషాద్ బేగమ్ షాజహానా షాజహానా /స.రఘునాథ షేక్ ఖాదర్ షరీఫ్ షేక్ నసీం స.వెం. రమేష్ సంగిశెట్టి శ్రీనివాస్ సంగిశెట్టి శ్రీనివాస్ సంజయ్ కుమార్/కొల్లూరి సోమ శంకర్ సచిన్ కుండల్కర్ సజయ సడ్లపల్లె చిదంబరరెడ్డి సడ్లపల్లె చిదంబర రెడ్డి సతీష్ చందర్ సత్యం మందపాటి సత్యభామ పప్పు సత్యమూర్తి సత్యా గోపి సమ్మెట ఉమాదేవి సరస్వతి సలీం సాంత్వన చీమలమర్రి సాంత్వన చీమలమట్టి సామాన్య సాయి కిరణ్ సాయికిరణ్ సాయిపద్మ సాయి పద్మ సాయి బ్రహ్మానందం గొర్తి సాహిత్ యలమంచి సి.ఎ ప్రసాదు సి.బి.రావు సి.యస్. రాంబాబు సి.వి.ఎస్. పద్మప్రియ సి.వి. శారద సి.వి. సురేష్ సి.సుజాత సిద్దార్థ సిద్ధార్థ సిద్ధార్థ గౌతమ్ సిరా సుంకోజి దేవేంద్రాచారి సుజలా మూర్తి గంటి సుధా కిరణ్ సుధా శ్రీనాథ్ సునీత అచ్యుత సునీత మన్నే సుమనశ్రీ సురేంద్ర సురేష్ కుమార్ దిగుమర్తి సురేష్ రావి సురేష్ వంగూరి సూరంపూడి పవన్ సంతోష్ సూరేపల్లి సుజాత సెలవు సైదులు ఐనాల సైఫ్ అలీ సైఫ్ అలీ గోరె సయ్యద్

సౌదుం శ్రీకాంత్ సోమర్సెట్ మామ్ స్కైబాబ స్వర్ణలతా నాయుడు స్వాతి కుమారి స్వాతి కుమారి బండ్లమూడి స్వాతి శ్రీపాద స్వాతీ శ్రీపాద హరి హిమబిందు . ఎస్ . హువాన్ రుల్ఫో/చందు హువాన్ రుల్ఫో/చందూ హువాన్ రుల్ఫో/ చందూ హెచ్చార్కె "బృహస్పతి"

Copyright © 2015 Saaranga Publishers, LLC.

Back to top